క్లుప్తంగా

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

చౌటుప్పల్ : మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ బూత్ కమిటీలను సోమవారం ఎన్నుకున్నారు. మున్సిపాలిటీలోని 41వ బూత్ అధ్యక్షుడిగా మార్గం స్వామి, 54వ బూత్ అధ్యక్షుడిగి దొమ్మాటి రాజశేఖర్‌రెడ్డి, 55వ బూత్‌కు కానుగు శేఖర్‌లు ఎన్నికయ్యారు. గుండ్లబావి 22వ బూత్ అధ్యక్షుడిగా పిసాటి శ్రీకాంత్‌రెడ్డి, ఆరెగూడెం 23వ బూత్ అధ్యక్షుడిగా పిసాటి ఉపేందర్‌రెడ్డి, 24వ బూత్‌కు బొంగు వెంకటేశ్, కాట్రేవు 25వ బూత్‌కు మలిగె వెంకటయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, సురేందర్‌రెడ్డి, జంగయ్య, మునగాల తిరుపతిరెడ్డి, వెంకటేశం, కృష్ణ, కాసుల వెంకటేశం, నల్ల శివప్రసాద్, బుడ్డ సురేష్, పాలెం అశోక్, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ మండల కమిటీ..

భూదాన్‌పోచంపల్లి : బీజేపీ మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండ్ల రాజుయాదవ్, ఉపాధ్యక్షుడిగా సుర్వి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బైరు వెంకటేశ్, కార్యదర్శులుగా సిద్దగోని బసవయ్య, కప్పల రవి, ఆవుల మచ్చేందర్, గంగదేవి విజయ్, సోషల్ మీడియా ప్రతినిధిగా దూసరి జంగయ్యగౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మేకల గీతారెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా కేతావత్ లింగం నాయక్, యువ మోర్చా అధ్యక్షుడిగా ఉప్పునూతుల జగదీశ్ ఎన్నికయ్యారు.

రాజాపేట మండల అధ్యక్షుడిగా దాచపల్లి రాజు

రాజాపేట: బీజేపీ మండల అధ్యక్షుడిగా దాచపల్లి రాజు నియమితులయ్యారు. సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సదర్భంగా దాచపల్లి రాజుకు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మహిళా మోర్చా జిల్ల అధ్యక్షురాలు కస్తూరి మాధురి, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీనునాయక్, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

గొర్రెల పెంపకందారుల కార్యవర్గం ఎన్నిక

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం శ్రీ కృష్ణ గొర్రెల పెంపకం దారుల సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరుపాల మల్లయ్య యాదవ్, కార్యదర్శిగా బెల్లి లింగస్వామి, ఉపాధ్యక్షుడిగా రేపాక లింగస్వామి డైరెక్టర్లుగా సాగర్ల శేఖర్, బుర్ర శ్రీశైలం, మచ్చ మహేష్, జాల చంద్రయ్య, దగ్గుల మారమ్మ, జెల్లెల లలితలు ఎన్నికయ్యారు.

కురుమ సంఘం కమిటీ..

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో సోమవారం కురమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా బండ పర్వతాలు, ఉపాధ్యక్షుడిగా బండి నాగయ్య, నంద మల్లేష్, బండ వరమల్లేష్, జెన్నె భిక్షపతి, ప్రధానకార్యదర్శిగా జూకంటి రమేష్, సహాయ కార్యదర్శిలుగా మైలం శ్రీశైలం, పేరపు శ్రీశైలం, బిక్షపతి, కోశాదికారి బుగ్గ మహేందర్ కూళ్ల రామ్‌నర్సయ్య, తదితరులను ఎన్నకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి శ్రీశైలం, కూళ్ల నర్సింహులు, జెల్లి నర్సింహులు, పిక్క శ్రీనివాస్, పేరపు రాములు, మంగ నర్సింహులు, వెంకటేష్, సహదేవ్, ఎగ్గిడి శ్రీనివాస్, కూళ్ల సిద్దులు, బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల, నందనం అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వైదేహి, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీ, భాగ్యమ్మ, యమున, రచ్చ కష్ణవేణి, కొండాపురం వసుందర, పూలమ్మ పాల్గొన్నారు.
బీబీనగర్: మండలంలోని కొండమడుగు, బీబీనగర్, రాఘవాపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిరు ధాన్యాల ఆధారిత వంటల పట్ల చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, షాహేదాబేగం పాల్గొన్నారు.
గుండాల : పోషణ అభియాన్ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని మినీ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సునీత, లక్ష్మి, రేణుక పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత

తుర్కపల్లి: మండలంలో పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ గట్టు నిఖిల్, బాలకృష్ణ, వెంకటేశ్, సీతరాజు, డొంకెన రాజుగౌడ్, యాదగిరి, భాస్కర్ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

చౌటుప్పల్ : రాచకొండ రెవెన్యూ పరిధిలోని 106, 273సర్వే నంబర్‌లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ యువజన నాయకులు ఉప్పు కృష్ణ, గడగొట్టి మధు సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ధరణి కారణంగా నిషేధిత జాబితాల చేర్చడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

అన్నదాతల అరిగోస


మేడికుంటపల్లి గ్రామంలో ఎండిపోయిన వరి చేను


చాడ గ్రామంలో ఎండిపోతున్న వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

- అడుగంటిన భూగర్భజలాలు
- ఎండిపోతున్న వరి పొలాలు
- ఆదుకోవాలని కోరుతున్న రైతులు

మోటకొండూర్: గత పదేళ్లుగా ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వరుణుడు ముఖం చాటేయడంతో భూగర్భజలాలు అడుగంటి అన్నదాతలు అరిగోస పడుతున్నారు. వరి సాగు చేసిన రైతులు నీళ్ల అందక పొట్టకొచ్చిన చేను ఎండిపోతుంటే దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. గతేడాది మాదిరిగానే మోటకొండూర్ మండల వ్యాప్తంగా ఈ ఏడాది యాసంగిలో కూడా సుమారు 12,932 ఎకరాల్లో వరి పంట, మరో 300 ఎకరాల్లో కూరగాయలు, పశుగ్రాసం వంటివి సాగు చేస్తున్నారు. కాగా వర్షాకాలంలో వానలు చాలా తక్కువగా కురవడంతో వేసవిలో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటాయి. బోర్లు, బావుల్లో నీళ్ల లేక ఇప్పటికే వరి పంటకు నీళ్ల అందక సగానికి పైగా ఎండిపోయే దశకు చేరుకున్నాయి. అక్కడక్కడా పొట్టకొచ్చిన వరి పంటకు నీళ్లందక దిగుబడిపై ప్రభావం పడనుంది. మండల వ్యవసాయ అధికారుల మాటూర్, చాడ, మోటకొండూర్ గ్రామాల్లో ఎండిపోయిన వరి చేనులను పరిశీలించి 58 ఎకరాల్లో నష్టం జరిగిందని అంచనాకు వచ్చారు. పెట్టిన పెట్టుబడి సైతం నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

10 ఎకరాలు ఎండిపోయింది



నేను గత 10ఏళ్లుగా రెండు బావులు, 3 బోర్ల సహాయంతో 14ఎకరాలలో వరి సాగు చేస్తున్నాను. ఈ యాసంగిలో కూడా 12.5 ఎకరాలలో వరి సాగు చేశాను. కానీ వర్షాలు పడక 2 బోర్లు, ఒక బావి పూర్తిగా ఎండిపోయాయి. దీంతో 10 ఎకరాల్లో వరి పొలం ఎండిపోయింది. మండల వ్యాప్తంగా రైతుల పరిస్థితి ఇదే రకంగా ఉంది.

– పన్నాల అంజిరెడ్డి, రైతు, మేడికుంటపల్లి

రైతులు సమాచారం ఇవ్వాలి



మండలంలో వరి పంట సాగు చేస్తున్న రైతులు నీళ్ల లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే పంట ఎండిపోయిన రైతులు ఇచ్చిన సమాచారంతో క్షేత్రస్థాయిలో 58 ఎకరాలు నష్టం జరిగినట్లు గుర్తించాం. రైతులు వ్యవసాయ అధికారులకు సమాచారం ఇస్తే క్షేత్రస్థాయిలో పొలం వద్దకు వచ్చి ఎండిపోయిన వరి చేలను పరిశీలించి జిల్లా వ్యవసాయ అధికారులకు నివేదిక పంపిస్తాం.

– సుబ్బూరి సుజాత,
మండల వ్యవసాయాధికారి

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేసీఆర్‌ను బదనాం చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీల అమలులో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికలకోడ్ పేరుతో రైతుల రుణాలు మాఫీ చేయకుండా రూ 500 బోనస్‌ను ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వాన్ని కూల్చడానికి కుట్ర చేస్తున్నారనీ పదే పదే ఆరోపణలు చేస్తూ సానుభూతిని పొందేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారన్నారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, పోచబోయిన మల్లేశం, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, దోమల సతీష్, సుధీర్‌బాబు, పారిజాత అప్పం లక్ష్మీనర్సు, బందెల యాదయ్య, కోళ్ల స్వామి, రాములు, శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, దయాకర్, సాల్వేరు అశోక్, బాలమణి, కోటమ్మ, ముత్తయ్య, వెంకటేశం, ఆవుల నరేందర్, బండ శ్రీనివాస్‌రెడ్డి, విక్రం, వెంకటేశం పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

ఆలేరురూరల్ : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నకున్నారు. ఉపాధ్యక్షుడిగా మాసపేట రాజు, ప్రధాన కార్యదర్శిలుగా అంకిరెడ్డి శ్రీనివాస్, సుదగాని సురేష్, కంతి రవి, కార్యదర్శులుగా పరిదే కరుణాకర్, రాజు, కార్యదర్శులుగా పరిదే కరుణాకర్, నేరెళ్ల రాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోగ శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, శంకర్, కిషన్, పరుశరాములు, కృష్ణ, రాము, కిషోర్, సందీప్, నగేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం


పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. ఎలాంటి పదవుల కమిట్‌మెంట్ లేకుండానే అందరితో చర్చించి నియోజకవర్గంలో కొత్తగా వారికి చేర్చుకుంటున్నామని అన్నారు. అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో పద్మశాలి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తడక రమేశ్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్‌రెడ్డి, కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, మైల అయిలయ్య, మద్ది మధుసూదన్‌రెడ్డి, టింగిల్‌కార్ వెంకటేశం, ఎలగందుల నర్సింహ, ఎడ్ల లింగస్వామి, ఆకుల శ్రీలత మధుసూధన్, పెద్దల బాలయ్య, రేవెల్లి యాదయ్య, కొట్టం ప్రకాశ్‌రెడ్డి, వేమన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, ప్రతాప్‌రెడ్డిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్‌అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల,పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్, భారత లవకుమార్, మర్రి నర్సింహారెడ్డి, రమేశ్, సామ మోహన్‌రెడ్డి, భారత వాసుదేవ్, శ్రీనివాస్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి, ఉప్పునూతుల వెంకటేశం, ఆకుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి


మాట్లాడుతున్న ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. వ్యవసాయాధికారి ఏజాజ్ అలీఖాన్ మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటడంతో దోతిగూడెం, అంతమ్మగూడెం పరిధిలోని 54 ఎకరాల్లో వరిపంట ఎండిపోయిందని తెలిపారు. మండలంలో 9 రేషన్‌షాపుల్లో డీలర్ల ఖాళీలు ఉన్నాయని ఏఎస్‌ఓ నర్సిరెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. పంటలకు, గృహావసరాలకు కరెంట్ కోతలు లేకుండా చూసుకుంటున్నామని విద్యుత్ ఏఈ క్రాంతి తెలిపారు. మిషన్‌భగీరథ నీటి సరఫరా తక్కువగా ఉండడం వల్ల పలు గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహేశ్ తెలిపారు. నల్లాలకు ఆన్ ఆఫ్ లేని కారణంగా ఇళ్లలో తాగునీరు వృథాగా పోతుందని, అలాంటి వాటిని గుర్తించి వారికి నోటీసులు ఇచ్చి, జరిమానా విధిస్తామని ఎంపీఓ మాజిద్ అన్నారు. బిల్లులు రాని కారణంగా పిలాయిపల్లి జూలూరు రోడ్డు పనులు ఆగిపోయాయని ఆర్ అండ్‌బీ ఏఈ లింగయ్య సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రాపర్తి భాస్కర్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీఓ మాజిద్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, ఎంపీటీసీలు సుమలత లక్ష్మణ్, అమృతధర్మారెడ్డి, చిలుక బుచ్చయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేఖంగా పోరాడాలని ప్రగతిశీల సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు మతోన్మాదం, ఫాసిజం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడంలో విఫలం చెందాయని విమర్శించారు. ఢిల్లీ రైతాంగ పోరాటానికి దేశ ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వరుణ్, వినోద్, మోసెస్, సతీష్, రాజు, ప్రశాంత్, సతీష్ పాల్గొన్నారు.
వలిగొండ : ఈ నెల 23న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం మండలంలోని దుప్పల్లిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, ఎండీ నయీం, ఎర్ర కిరణ్, సాయి కుమార్, దేవేందర్, లక్ష్మీనారాయణ, నరేష్, రాజు, రాము పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం


మంత్రి వెంకట్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న రెడ్డి సంఘం నాయకులు

మోటకొండూర్/ఆలేరురూరల్ : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయమని రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనంతుల ఎల్లారెడ్డి అన్నారు. రెడ్డి సంఘం నాయకులు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జీలపు వనజా రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నల్లా వెంకట్‌రెడ్డి, రాగి మంగారెడ్డి, సావిత్రమ్మ, సోమిరెడ్డి, అంజిరెడ్డి, పద్మారెడ్డి పలువురు రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ శాఖ ఎన్నిక

వలిగొండ : మండలంలోని దుప్పల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ సర్పంచ్ గాదగోని శోభారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా బొమ్మగాని మారయ్య, కార్యదర్శిగా కన్నెబోయిన శంకరయ్య ను ఎన్నుకున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం : మండల కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల నూతన కమి టీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మైలారం గణేష్, దారవత్ గణేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో లావుడ్య రాజు, అఖిల్, శివ రామ్, ప్రభాస్, గణేష్, జశ్వంత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

భువనగిరి : ప్రైవేటు డిగ్రీ , పీజీ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించారు.

మునీర్‌ను రిమాండ్ చేసిన పోలీసులు

భువనగిరి క్రైం : పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో విద్యార్థులపై బ్లేడుతో దాడిచేసి గాయపరిచిన మునీర్‌ని సోమవారం కోర్టులో రిమాండ్ చేసినట్లు సీఐ సురేష్ కుమార్ తెలిపారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం


మోత్కూరు : హాల్ టికెట్ నంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు


భూదాన్‌పోచంపల్లి : పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న చౌటుప్పల్ ఆర్డీఓ


ఆత్మకూరు(ఎం): హాల్ టికెట్ నంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు


చౌటుప్పల్ : విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలతో పాటు కృష్ణవేణి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి తనిఖీ చేశారు. 542 మంది విద్యార్థులకు మొత్తం విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు.
చౌటుప్పల్ : చౌటుప్పల్ మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. చౌటుప్పల్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాల, మల్లికార్జున హైస్కూల్, కృష్ణవేణి హైస్కూల్, అన్నామెమోరియల్ స్కూల్, లక్కారంలోని మోడల్‌స్కూల్, సాన్‌జాన్ స్కూల్, తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1260 మంది విద్యార్థులకు 1256మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. చౌటుప్పల్ హైస్కూల్‌లో ఒకరు, తంగడపల్లిలో ఒకరు, మోడల్‌స్కూల్‌లో ఒకరు చొప్పున పరీక్షకు గైర్హాజరయ్యారు.
మోత్కూరు : మోత్కూరు మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 506 మంది విద్యార్థులకు 505 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని మండల విద్యాధికారి వీపూరి శ్రీధర్ తెలిపారు. మోత్కూరు జెడ్పీ పాఠశాలలో 193 మందికి 193 మంది, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో 260 మందికి 259 మంది, దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 53 మందికి 53 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.
ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలో 187 మంది విద్యార్థులకు 187 మంది విద్యార్థులు హాయ్యారు. పరీక్ష కేంద్రం వద్ద ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.
సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 439 విద్యార్థులకు 438 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. సర్వేల్ గురుకుల కేంద్రంలో 151 మంది, జెడ్పీ బాలుర పాఠశాలలో 159మందికి 158, జెడ్పీ బాలికల పాఠశాలలో 129 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు.
గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం 268 మంది విద్యార్థులకు 267 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.
అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాతంగా ప్రారంభమయ్యాయి . మండలంలో మొత్తం 181 మంది విద్యార్థులకు 181 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.
మోటకొండూర్: పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొదటి రోజు 277మంది విద్యార్థులకు 277మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.
వలిగొండ : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల్లో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 530 మంది విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.
బీబీనగర్: మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం డీఈఓ నారాయణరెడ్డి తనిఖీ చేశారు. 764మంది వి ద్యార్థులకు 763 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.
తుర్కపల్లి: మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో 176 మంది విద్యార్థులకు 176 మంది విద్యార్థులు, రాంపూర్ పరిధిలోని మోడల్ స్కూల్‌లో 195 మంది విద్యార్థులకు 195 మంది హాజరయ్యారని ఎంఈఓ వినోదాకృష్ణ తెలిపారు.
బొమ్మలరామారం : మండలంలో రెండు పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన పరీక్షకు మొత్తం 469 మంది హాజరయ్యారు. మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో 260 విద్యార్థులకు 258మంది విద్యార్థులు హాజరయ్యారు. జెడ్పీ హై స్కూల్ సెంటర్‌లో 213 విద్యార్థులకు 211మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.
రామన్నపేట : రామన్నపేటలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 416 మంది విద్యార్థులకు 415మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేశారు. సీఎస్‌లుగా కె.శ్రీనివాస్‌రెడ్డి, జి.జ్యోతీ, ఎం.దామోదర్‌లు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లుగా ఎం.దామోదర్, ఎస్.క్రిష్ణప్ప, ఎం.శ్రవన్‌కుమార్‌లు వ్యవహరించారు.
యాదగిరిగుట్ట: పట్టణంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. యాదగిరిపల్లి జెడ్పీ పాఠశాలలో 240 మంది, నల్లపోచమ్మవాడ జెడ్పీ పాఠశాలలో 213 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారైనట్లు ఎంఈఓ జంగిటి కృష్ణ తెలిపారు. నల్లపోచమ్మవాడలోని పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ హనుమంత్ కె జండగే తనిఖీ చేశారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు

రాజాపేట : మండలంలోని రేణికుంట పరిధిలో నిర్మించిన సంకల్పసిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాయ ప్రతిష్ఠాపన ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేణికుంట గ్రామానికి చెందిన పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కూర భద్రినాథ్, కుంబాల ఎల్లారెడ్డి, సూదిరెడ్డి నాగిరెడ్డి, వట్టం రాఘవేంద్ర, సమ్మెట శ్రీనివాసరావు, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బొద్దుల భిక్షపతి, సభ్యులు కొండం మనోహర్, బొద్దుల స్వామి, రేగొండ వెంకటేశం, కొండ అశోక్, బొద్దుల బాలస్వామి, ఎంపీపీ బాలమణి, ఎంపీటీసీ బొద్దుల మౌనిక, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, రాఘవరెడ్డి, నీరటి బాలనర్సయ్య, భాస్కర్ గౌడ్, సట్టు తిరుమలేష్, రావుల సుధాకర్ గౌడ్, బొద్దుల నాగేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం సంకల్పసిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి, ఎంపీటీసీ మౌనిక, మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, రాపోలు లక్ష్మారెడ్డి, నాగేష్, సురేందర్, శ్రీశైలం, బాలయ్య, లక్ష్మణ్, రాంజీ నాయక్, విఠల్ నాయక్, ఇంజ నరేష్, యాదేష్, పాండు, కాలె సుమలత, నవీన్, రంగ నరేష్ పాల్గొన్నారు.


కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


హోమం నిర్వహిస్తున్న భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం సుప్రభాతం, గణపతిపూజ ధ్వజారోహణం, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పాశం సంజయ్‌బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కనకారెడ్డి, కానుగు శేఖర్, పరమేష్, ముత్యాల మోహన్‌రెడ్డి, కోడెం రాములు, శెవగోని వెంకటేశం, ఉయ్యాల పాండు, బొబ్బిళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కనులపండువగా లక్ష పుష్పార్చన

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత, శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమాల్లో దేవాలయ నిర్మాణ ధర్మకర్తలు, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాక నర్సింహాయాదవ్, పాండు రంగారెడ్డి, అభిలాష్‌రెడ్డి, శ్రీజరెడ్డి, లింగస్వామి, నర్సిరెడ్డి, అజిత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జన్‌రెడ్డి, అర్చకుడు వంశీకృష్ణమా చార్యులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వదంతులను ప్రజలు నమ్మొద్దు


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మోత్కూరు: చిన్నపిల్లలను ఎత్తుకెళ్తున్నారని మోత్కూరు పట్టణంలో ఇటీవల వినిపిస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని మోత్కూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నర్సింహ అన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్‌లో ప్రయాణికులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు పిల్లలకు స్వీట్లు, చాక్లెట్లు ఇచ్చినా తీసుకోవద్దని, తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేవారు ముందు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు నరేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

నాగరిగారి ప్రీతమ్‌ను కలిసిన నాయకులు


ప్రీతమ్‌ను సన్మానిస్తున్న నాయకులు

మోత్కూరు: రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మోత్కూరుకు చెందిన నాగరిగారి ప్రీతమ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మోత్కూరు మండల నాయకులు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి, పత్రెపాటి యుగేందర్, కారుపోతుల వెంకన్న, కొణతం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.